7720

శ్రీ ర స్తు

రామరామ శతకము

శ్రీమద్రామాయణ గొబ్బిపాట



ప్రకాశకులు:

రాయలు అండు కో,

పబ్లిషర్సు, బుక్‌సెల్లర్సు,

కడప.

కాపీరైటు] 1948 [వెల 0-2-0

విజ్ఞప్తి

భక్తి సాధనకు నామస్మరణము మొదటి సోపానము. 'నామస్మరణాదన్యోపాయం నహి పశ్యామో భవతరణే' అని పెద్దలవాక్యము. దీని పురస్కరించుకొనియే వాఙ్మయములో శతకములు ప్రచారమునకు వచ్చినవి. ఇవి నీతి శృంగార వైరాగ్య భక్తిబోధకములుగాఁ బ్రపంచమున ఖ్యాతిఁగాంచినవి. ఈ శతకములలో భగవంతుని భక్తుఁడు తన కుటుంబములోని యొకవ్యక్తిని [illegible] చినట్లు స్వగతారంభము సాన్నిహిత్యమును [illegible]. ఈ గుణము ప్రణయాతిశయమును వ్యక్తీకరించును. తన్మయత్వమును నెంపొందించును. భక్తుని వాంఛలఁ దీర్చును. శతకములు చదువఁగనే విషయము స్పష్టపడుననుట నిర్వివాదాంశము. శతకములు సులభముగ కంఠపాఠముచేసి పలుమాఱు స్మరించుటకును చిదానందము ననుభవించుటకును ముఖ్యసాధనములు. కాఁబట్టియే ప్రపంచమునఁ బల్లెఁ బట్టణముల [illegible] వన్నెకెక్కినవి. ఈ శతకకర్తలు చిరస్మరణీయులు. జనుల కృతజ్ఞతకుఁ బాత్రులు.

శ్రీరామనామశతకమును రచించిన కోటు వెంకటనరసింహదాసుఁడు నెల్లూరుమండలవాస్తవ్యుఁడు. ఆత్మకూరుతాలూకా [illegible] పురనివాసి. శూద్రులలో బలిజవంశమునఁ బుట్టినవాఁడు. ఇతని తల్లి సుబ్బమ్మ. తండ్రి నరసింహాలు. ఇతఁడు జన్మమున శూద్రుఁడయ్యును భక్తి వైరాగ్యములను బాగుగ [illegible] నుపదేశము నొంది [illegible] చెందిన మహామహుఁడు. శతకమునఁ [illegible] ప్రణవము, పంచవింశతి తత్త్వముల విధము చక్కగా నిరూపించియున్నాఁడు. స్త్రీలు, బాలురు, బాలికలు, యువకులు, వృద్ధులు ఈ గ్రంథమును చదివి సంతసము నొందఁదగినది. నారాయణశతకము ననుసరించి యిది వ్రాయఁబడినట్లు తోఁచుచున్నది. శుక్లసంవత్సరమునకుఁగా నెనుబదిసంవత్సరముల క్రిందట వ్రాయఁబడినదనరాదు. రెండు శతాబ్దములనుండియు నిది వాడుకలో నుండినట్లు తెలియఁబడుచున్నది. ఇట్టి శతకకవులనామములు గ్రంథములు మఱుగునఁబోనివనియు, నవరత్నము పఠింపదగినవనియు నెల్లరకు విదితము. [illegible] బాటుగ నుండునట్లు శుద్ధముగా 'కడప రాయలు అండుకో' వారు ముద్రించి ప్రకటించుట లోకసేవయని నా నమ్మకము.

శ్రీ లలితావిలాసము,
కడప.

ఇట్లు
జనమంచి వేంకట సుబ్రహ్మణ్యశర్మ.

శ్రీరస్తు

రామరామ శతకము

—o—

శ్రీరామా! సీతా హృ
త్సారసరవి! భానువంశ సాగరచంద్రా!
భూరిదయారస సాంద్రా!
సారసపత్రాక్ష! రామచంద్ర నరేంద్రా!

తా. శ్రీరామా! సీతయొక్క మనస్సు అనే కమలములకు సూర్యుని వంటివాఁడా! సూర్యవంశము అనే సముద్రమునకుఁ జంద్రుని వంటివాఁడా! అధికమయిన దయారసముతో నిండినవాఁడా! కమలములవంటి కన్నులుగల శ్రీరామచంద్ర మహారాజా! వినుము.

శ్రీలక్ష్మి ప్రాణలోలా । మౌనిజన చిత్తతామరసహేలా
ఫాలాక్షి వినుతశీలా । దయఁజూడు పరమాత్మ రామరామ॥ 1
నిక్కముగ సంసారము । మదినమ్మి స్మరణచేయలేక
యక్కటా యమునికిప్పుడు । చిక్కువడఁ జిక్కితిని రామరామ॥ 2
తల్లిదండ్రాదులనియు । మరియున్న దమ్ములని నమ్మికొనుచు
నెల్లకాలంబు మదిని । నీభక్తి నేమరితి రామరామ॥ 3
మోసపోతిని గదయ్యా । యింకముందు బోఁచదేముందునయ్యా
నీదాసుఁడను గావున । లోనైతి నాదలఁపు రామరామ॥ 4
పాపకర్ముండ నేను । నతిఘోర పాపములు చేసినాఁడ
నీపట్ల నీకన్నను । కృపఁజూడ నింక నెవరు రామరామ॥ 5

మాయ మీరనేనరోఁ । గొన్నాళ్ల మార్గంబు గానరాక
వేయుమాయలను గానక । జన్మములనెత్తితిని రామ॥ 6
ధనము సంపాదించుటకు । నొకనాడు దానంబు సేయలేక
తినుటకును మనసొప్పక । మనుఁ జచ్చి దీనుఁడై రామ॥ 7
గోఁచిమాత్రం బైనను । నొకనాఁడు నొసఁగుటకు పుడమిలేని
నీచుఁడై యమపురికిఁ । బోవుఁ డని నిర్ణయించి రామ॥ 8
సంసారసాగరమును । నెన్నాళ్ల కాలిఁ జెందినను గాని
హింస నిశ్చయమె కాని । నన్నేమి హింసపాలె రామ॥ 9
పలవించఁ జేసినావు । బహుకోట్లనుదుటఁ బై వ్రాసినావు
పలుకు నామంబివాఁడ । గృహమునకు వచ్చియుండు రామ॥ 10
ఎంతమాత్రలయినను । నెదకింప నేమిగా నుండునేమో
బంధ సంసారములం । భ్రాంతిమై యుండ నేల రామ॥ 11
వాయువంగమునఁ బడినందు । కనుఁగొనిన నేమిగా భ్రాంతి కలుగు
గారడీ సంసారము । నెటు మనగాఁ గనుఁగొనుము రామ॥ 12
జీవుడే యాత్మయందు । నంతరంగ జీవుఁడే పరమాత్మయను
జీవుఁ డను భ్రాంతి విడువ । సకలంబు జీవుఁడౌ రామ॥ 13
పక్షినక్కలయినను । నేను బహు పెక్కు జీవులయినను
అక్కటా పుట్టిగిట్టి । యాజన్మ మెత్తితిని రామ॥ 14
ఈజన్మమం బైనను । నీపాద పూజసేయకయుండిన
సాజముగ నుండువలెనే । బహు జన్మ సంభవము రామ॥ 15

జలముపై నున్నట్లు । దేహమునందుండి యదినిజంబు
తెలియవలె నిశ్చయంబు । ప్రారబ్ధంబను గతి రామ॥ 16
గాలిలోపల దీపము । కదలకుండ్ల గాయము నేవేళనో
కీలులూడిన బొమ్మయుఁ । బడునట్లు నేలఁబడు రామ॥ 17
శాస్త్రాలు మోసి । సిద్ధాంతములు గానలేక
మానుపోవుటయె గాక । యెఱుకలేదు మనుజులకౌ రామ॥ 18
మనసెత్తి పూజించెను । భ్రాంతి నష్టించి తెంచియుండు
బంచాక్షరీమంత్రము । ధ్యానించ నుండఁ జేయు రామ॥ 19
పరమాత్మునిఁ జూచిన । నిర్మలముగ నారూప రాదె యోగి
దీపమై యుండు నిలఁచిన । మోక్షపదంబదౌ రామరామ॥ 20
ప్రాణాయామములను । రాజేయు ప్రత్యాహారములను
నిష్ఠనై యుండునది । దృష్టినిలుపుట శ్రీరామ॥ 21
నవరంధ్రముల గాలిని । శిల్లను యుండైన దేహమునందు
నది శోధించుచుఁ గలిసిఁ । యుక్తిని యెఱుగవే రామ॥ 22
మనస్సు న దినములకును । నది గట్టించి నిలుపరాదు మామ
గతిని యొకనెలకు గను । నేర్పుననుగావె శ్రీరామ॥ 23
రెండుమాసములలోను । హస్తములు రెండు పూర్ణముగనుండు
దండి మూఁడగు నెలలకు । మండలము నుండు శ్రీరామ॥ 24
దలపఁ నాలుగునెలలకు । పాదములు గలుగు మత్తయిననెలయు
నిలిచినను నవమాసములు । సమముగాఁ గలుగు శ్రీరామ॥ 25

ఆఱునెలలైన యంత । నాళ్లన్ని చేరు మఱి యేడునెలలు
కూరిమిగ నిండఁగానె । జీవుండు కుములుచును రామరామ॥ 26
ఎనిమిదవమాసమందుఁ । దెలివొంది మనములోఁ జింతఁ జెందుఁ
దనపూర్వ కర్మఫలము । తలపోసి నిను దలఁచు రామరామ॥
మఱి తొమ్మిదవమాసము । రాగానె మఱియా గర్భమందు
హరిహరీ నిలిచియుండ । లేనంచు వెతఁబొందు రామరామ॥ 28
దిక్కునా కెవ్వరనుచు । నీరోఁత దేహమును నొందననుచు
నక్కటా మున్నుచేయు । కర్మమిది యనియేడ్చు రామరామ॥
కులమునిందించుచున్నను । పరసతులఁ గలసి భోగించుచున్నను
తెలియలేనైతినని । బహువిధములబొందు రామరామ॥ 30
తప్పుసాక్ష్యము చెప్పితిఁ । దిట్టలను గొప్పగా మాపించితి
నప్పుడే తెలియనైతి । నాఫలం బని యేడ్చు రామరామ॥ 31
ఈ మఱికి గర్భమున । వాయువను నిండఁ గర్భమువచ్చియును
సామి దయ చేయుమనుచు । సుజ్ఞానమతి వేఁడు రామరామ॥
దశమ మాసము వచ్చెను । సుముహూర్తమునఁ దగ నిర్ఘోషములును
గాను, వసుధపై జన్మించియు । మాయచే వర్ధిల్లు రామరామ॥
మునిగియును గింకరయును । గింజుయును మట్టుపోఁ గాంచుచును
బొసఁగ నెలవోషమునును । నేవేళఁ బొందుచును రామరామ॥
మలమూత్రముల మునుఁగుచుఁ । బయమాకు మంచమందున
బొర్లుచుఁ-దెలియరాని యవస్థను । గొన్నాళ్లు దీనుఁడై రామ॥

బాయఁడై కొన్నినాళ్లు । యౌవన ప్రాయమునఁ గొన్ని నాళ్లు
బాల కౌమారములను । నీ భక్తిఁ జేయనైతి రామరామ॥ 36
మగని యలుకలకు నేను । మాయమున మగనితోఁ గలహించి
చెడి, మగువఁ బెండ్లాడితిఁ బ్రథమములఁ । నిను మనసారా మరచితిని రామ॥
కామాతురుండ నగుచును । నీభక్తిఁ గానలేనైతి వయసు మరిగి
ప్రేమతోడను బిడ్డలఁ । గని వారిఁ బెంచుచును రామరామ॥ 38
కాలఁ దన్నినను గాని । బిడ్డలను జాలగా దీవించుచుఁ
బాల్య మెఱుంగ మరచి । నామస్మరణమును రామరామ॥ 39
ఇంతి కొన్నినాళ్లు । జరిగెను ఘోరమవు వృద్ధమైన
మింటి వృద్ధాప్యమున । మంచమునఁ జేరు శ్రీరామరామ॥ 40
కన్నులును గానరేవు । వీనులును విన్నవితఁ బనిగాక
పన్నుఁ బాయఁగఁ దేవ । మే నెల్ల వడఁకును రామరామ॥
బాహుబలములఁ బోవును । మంచమునఁ బడి మలమూత్ర
బొల్లుమడ నవశమును రోగములను । బడి కష్టపడునుగ॥ రా॥
దేహాంతపై త్రాపములను । శ్లేష్మము గుదిగొనుగ నప్పుడు
సురిమి మైమై దప్పుఁగ । జిహ్వాయును నాడ దయె రామ॥ 43
కింకరులు వచ్చి నిలిచి । రమ్మంచు జంకించి పిలువఁగాను
యింక నెట్లనుచు నేడ్చు । ప్రాణము లాడుచుఁగడ రామ॥ 44
పెండ్లామునుఁ బిడ్డయు । ఆమిదఁ జీమఁగని యేడ్చుచుండ్రు
కష్టఁ జూచెదరు గాని । ప్రతికింపఁగాలేరు రామరామ॥ 45

కాఁటిలోఁగాల్చివేయ। వలెఁగాని పాటించి నిలుపరయ్యా
యేటి కీపోరాటము। సంసార బూటకము రామరామ॥ 46
మాయలోకం బంచును। మదినొచ్చి మాయకార్యములు రోసి
నీయెడను మదినిల్పినఁ। గడతేరు నెవఁడైన రామరామ॥ 47
ధనము నిత్యంబుగాదు। తా నెంతఁ దాచినను గూడరాదు
మనసు భ్రాంతియును బోదు। ఘనమాయ మహిమలను రా॥
తిరుపతులు మొదలుగాను। యాత్రలను దిరిగి సేవించినాను
బరమాత్మ నెఱుఁగరాదు, గురుకృపను బడయకయె రామ॥49
వైరాగ్యభావముననను। గురుపాద వనజములు చేరి తాను
గురుఁడె దైవం బంచును। మది నిల్పి గుఱిమీఱ రామ॥ 50
తలిదండ్రి గురుఁ డంచును। నమ్మికొని తప్పకే పూజసేసి
తెలియవలె సుజ్ఞానము। ఘనమైన తెలివిచే రామరామ॥ 51
పంచభూతంబులందు। నొకటొకటి పంచవలె వేఱుగాను
బంచీకరణము దెలిసి। తెలియవలె భావంబు రామరామ॥ 52
ఆదికాలంబునందు। బ్రహ్మంబు నంబరాకారముగను
నేదియును నంటులేక। నిర్గుణంబై యుండె రామరామ॥ 53
ఆ నిర్గుణంబందున। జనియించె నవ్యక్తమను మాయయుఁ
బూనియవ్యక్తమందు। మహాతత్త్వభూతంబు రామరామ॥ 54
ఆ మహాతత్త్వంబున। నుదయించె హంకారమును దానిచే
వేమరును గలిగె మూఁడు। గుణములును వేడ్కతో. రామ॥

మఱియు నీమూఁటియందుఁ। బంచతన్మాత్రలును బుట్టెనవియు
నెఱుఁగంగ భూతసంజ్ఞ। ప్రఖ్యాతి నెగడె శ్రీరామరామ॥ 56
గగనంబులో సగంబు। జ్ఞాతయై కరమొప్పఁ దగ సగంబు
నగణితంబున నాలుగై। భూతముల యంశమున రామరామ॥
వాయువునఁగలసి మనసు। నాయె ఘనవహ్నిలోఁగలసిబుద్ధి
శ్రీయుతంబుగ నీటను। గలసియును జిత్తమౌ రామరామ॥ 58
ముదమొప్ప ధరణిగలసి। హంకారమును నయ్యె నివియైదును
బదిలమౌ నాకాశము। పంచకము పరఁగ శ్రీరామరామ॥ 59
గాలిలోపల సగంబు। దానంబుగా నయ్యె మఱి సగంబు
పాళి మీఱఁగ నాలుగై। సంతతము భాసిల్లె రామరామ॥ 60
ఆకాశమునఁగూడి స। మానంబునాయె మఱి యగ్ని నొకటి
ప్రాకటంబుగఁ గూడియు। వ్యానమైపరఁగె శ్రీరామరామ॥ 61
జలములో నొకభాగము। గూడుకొని యిల నపానంబాయెను
దలపంగఁ బృథివిఁ గూడి। ప్రాణమై దనరు శ్రీరామరామ॥
ఇది వాయుపంచకంబు। ఇఁకనగ్ని యింపుతోడుత సగంబు
ముదమొప్పఁ జక్షు వగుచు। జెలువొందె ముఖ్యముగ రా॥ 63
చక్కఁగా సగభాగము। నాలుగై చక్కఁగా నొకయంశము
మిక్కిలిగ మింటఁగలసి। శ్రోత్రమై మెలఁగె శ్రీరామరామ॥
మారుతంబందునొకటి। గూడుకొని మఱిత్వక్కునయ్యెనొకటి
భూరియుదకమునఁ గలసి। జిహ్వయై పొసఁగె శ్రీరామరామ॥

వసుధలో నొకటి గలసి। ఘ్రాణమై వర్థిల్లె నీయైదును
వెస నగ్నిపంచకంబు। ముసు లెన్న వేడుకను రామరామ॥ 66
జలములో సగభాగము। రసమగుచుఁ జెలఁగె నాసగమునాల్గు
తలఁప భాగంబు లగుచు। భూతలము గలసె శ్రీరామరామ॥
ఆకసంబందు నొకటి। చేరియును నయ్యె శబ్దంబుగాను
బ్రాకటంబుగ నొక్కటి। గాలిలోపలఁజేరి రామరామ॥ 68
స్పర్శంబునయ్యె నొకటి। జలములోఁజొచ్చి రూపంబునయ్యె
గరిమ నొక్కటిభూమిలోఁ। గలసియును గంధమౌ రామ॥ 69
జలపంచకంబు నిదియు। నీకమీఁద నిలలోన సగభాగము
తెలియఁగా వాయువయ్యె। నాసగము తేటగా రామరామ॥ 70
నాలుగై నొకటి గగన। మున జేరి నయమైన వాక్కునయ్యెఁ
బాలవాయువున నొకటి। గలసియును సరగునను రామ॥ 71
పాణియైమఱియొక్కటి। యగ్నిఁబడిపాదమయ్యెనునొక్కటి
మానుగా జలము గలసి। గుహ్యమై గానఁబడె రామరామ॥
ఇదిభూమి పంచకంబు। నీయైదు ముదమొప్పఁబంచకములు
పదిలముగ నిరువదైదు। తత్త్వములు పరగె శ్రీరామరామ॥
ఇదిస్థూల దేహమయ్యె। సూక్ష్మంబు నందులోఁ బదియేడును
గదిసి మూటిని మలినము। చేరినను గారణము రామరామ॥
ఆమూఁడు తనువులకును। బై నొకటి యింపుతోఁ జేరగాను
నేమరక పరమాత్మయై। యిదియొప్పు నెలయ శ్రీరామరామ॥

రక్తంబు శ్వేతకృష్ణ । నీలంబు రమ్యమగు నీనాల్గును
నుక్తవర్ణములమధ్యఁ । దేజమైయుండు శ్రీరామరామ॥ 76
కర్ణికాకార మగుచు । వెల్గుచును వర్ణస్వరూప మగుచు
నిర్ణయంబుగఁబురుషుడై । శిఖియగుచు నెగడు శ్రీరామరామ॥
ఇదె సర్వసాక్షియగును । జ్యోతియగు నిదె నివారకశూకము
నిది మేరుశిఖరమగు స । హస్రారమిది యగును రామరామ॥
వటబీజమంత యగుచుఁ । గైలాస వైకుంఠ లోకములకు
నటసత్త్వలోకాశ్రయ । స్థానమై యమరు శ్రీరామరామ॥ 79
విమలమౌ యీసాంఖ్యము । సూత్రంబు క్రమముగా గురుని
వలనఁ భ్రమగుణంబులు రోసియు । నెఱుఁగవలె బ్రహ్మమును॥
నీలమధ్యంబునందు । బిందువే నిలిచినది గంగయగును
మేలైన యానీలమే । యమునయై మెలఁగె శ్రీరామరామ॥ 81
కడువేడ్కతోడ విద్యు । ల్లేఖయును ఘనసరస్వతిరూపము
విడువకయు నీమూఁడును । నదులగుచు వెలయు శ్రీరామ॥ 82
మఱి నాదబిందు కళలు । తలపోయు మఱి అకార ఉకారము
వరుసతోడ మకారము । నీమూఁడు వర్ణములు రామరామ॥ 83
రూపములు నేక మగుచు । నోంకార రూపమే బ్రహ్మమనుచు
బ్రాపైన మండలమున । పైవెల్గు బ్రహ్మమై రామరామ॥
అంగలింగాకారమై । యేకమై సంగమై యుప్పొంగుచు
మంగళం బగుచుఁ కళలఁ । జెలునొందు మహిమతో రామ॥

పాపమై సూక్ష్మ మగుచుఁ గారణము పై వెల్గువస్తువగును
రేపుమాపును వెల్గును । దారకము దీపమై రామరామ॥ 86
ఆఱుచక్రంబులందు । మేలెఱిఁగి యన్యాసమున హంసను
గూరిమిగనిలిపి నిలిపి । ప్రణవమునఁ గూడవలె రామరామ॥85
ఇడ పింగళను నాడులఁ । నొకటిగా వేడుకను జేసిపైనఁ
జూడవలె నడిదారిలో । మనసైనచోద్యములు రామరామ॥ 88
గట్టిగా నాసికంబు । నేత్రములు కరములను మూసి దృష్టి
దిట్టముగ బొమలనడుమఁ । జూడవలె ధీరుఁడై రామరామ॥ 89
చూడఁ జూడంగ నచట । చోద్యమ్ము లాడనాడను దోచుఁను
వేడుకను నాదములును । బది తాను వినవలెను రామరామ॥
దండి యోంకారరవము । విని మహాపండువెన్నెల బైటను
నుండుముద్దులబాలను । గౌఁగిటను నుంచవలె రామరామ॥ 91
ఘనముగా నీ షణ్ముఖి । ముద్రలో మనసు నిల్పినయోగికి
జననమరణంబు లేని । నీరూపు కననౌను రామరామ॥ 92
తుద ముక్కుపై దృష్టిని । నిలిపియును ముదముతోఁగుంభిం
చియుఁ-జెదరకయు సమముగాను । జూచినను మదినిల్చు రా॥
రెండైన యక్షరముల । కీలెఱిఁగి నిండుగా రతిచేయుచే
దండిగా రేచకంబు । పూరకము దారి యగు రామరామ॥ 94
వాసిగా నగ్నిశిఖను । మదినిల్పి చూచునది ఖేచరియగు
భాసురంబుగను దార । నరకంటఁ బైఁజూడ రామరామ॥ 95
భ్రూమధ్యమునకుదిగువ । గనుగొన్న పున్నమయమవసచూపు
ప్రేమతోఁ జూడ నిదియు । శాంభవికిఁ బ్రియమగును రామ॥

ఎన్ని చూపులు చూచిన । నీపాద చిన్నెలను మది నిల్పియుఁ
పన్నుగా ధ్యానించిన । సుజ్ఞాన భావుఁడౌ రామ॥ 97
ఆఱుమూఁడును మూసియు । నాదముల నంతుతానెఱిఁగినిన్ను
జేరి సర్వంబు మఱచి । యుండవలె దీనుఁడై రామ॥ 98
ఈరేడు లోకములను । దానగుచు నింపుతో నెమ్మనమున
నారూఢిగాఁ తలఁచినఁ । బరిపూర్ణ మదియె శ్రీరామ॥ 99
సర్వభూతంబులందుఁ । దానగుచు సమదృష్టితోఁ జూచుచు
నిర్వికల్ప సమాధిని । నిలువవలె నిక్కముగ రామ॥
పూర్వ జన్మంబునందుఁ । తాఁజేయు పుణ్యంబు లేక యున్న
సర్వకాలంబు గుఱిని । మదినిల్పఁ జాలునే రామ॥ 101
పరసతిని గన్నయపుడే । తల్లిగా భావింపవలెఁ బెద్దలకా
దర్శనముచేయునపుడే । బ్రహ్మమని దలఁచవలె రామ॥ 102
వసుధ కుల్లూరిలోను । శ్రీతోఁటవంశమున నరసింహుఁడు
పొసఁగ శ్రీయెఱుకలాంబ । ప్రఖ్యాతిఁ బొందిరిల రామ॥ 103
ఆయిరువురకుఁ బుట్టితి । సుజ్ఞాన మందితిని భక్తజనుల
దయ చెలంగఁగ వేంకట । నరసింహ దాసుఁడను రామ॥ 104
అందముగఁ జిననాగయ । దాసనన్మందిరంబున వెలసియుఁ
బొందుగా భక్తజనులఁ । బ్రోచితివి భూరికృప రామ॥ 105
ఈ శతకమెవరు విన్నకా । జదివినను నింపుతోడను వ్రాసినకా
వాసిగను భాగ్యములును । నీదయను వర్ధిల్లు రామ॥ 106

శ్రీ రామరామ శతకము సంపూర్ణము.

శ్రీమద్రామాయణ గొబ్బిపాట

ఆభేరిరాగము — ఆదితాళము.

శ్రీరఘురా మునిదివ్య । చారిత్రా మృతరసము
సారయశో దాయకము । గౌరవసం ధాయకము॥
ధారుణిమం డలమందుఁ । దనరారు నయోధ్య
సూరకులో ర్వీపతులు । సొంపుగనే లుదురందు॥ శ్రీ॥
ఆనగరం బఱువదివే । లబ్దంబుల్ దశరథుఁడు
తానికబా లనచేసి । పుత్త్రులన ల్వురబడసెన్॥ శ్రీ॥
దశరథభూ కాంతునకుఁ । దనయుండై రాఘవుడు
శశిధరుని విల్లుద్రుంచి । జానకినిం బెండ్లాడె॥ శ్రీ॥
జనకునివా క్యముపరిపా । లనసేయం గనురాముం
డనుజునితో జ నకితోఁ । జనుదెంచెన్ వనమునకు॥ శ్రీ॥
కైకేయీ నందనుఁడు । కాకుత్స్థా గ్రణిఁజేరి
సాకేతం బేలుమని । సన్నుతిచే రాఘవుని॥ శ్రీ॥
భరతునిప్రా ర్థనమునకుఁ । బద్మాక్షుం డియ్యకొని
భరతునకా నందముగఁ । బాదుకలన్ దానిచ్చె॥ శ్రీ॥
అన్నకుమా ఱుగవాని । నతిభక్తి నెన్నుచును
బన్నుగబ ట్టముగట్టి । భరతుఁడురా జ్యమునేలె॥ శ్రీ॥
రక్కసియా శూర్పణఖ । రామునిమో హించఁగను
గ్రక్కునరా మానుజుఁడు । కామినిభం గముజేసెన్॥ శ్రీ॥

దానవిభం గమురీతిఁ । దానవనా థుండు విని
జానకిపై మోహముతోఁ । గాననము నకు వెడలె॥ శ్రీ॥
వాపిగనా రావణుడు । వేసమును ధరియించి
మాసుతయొం టరినుండ । మోసముచేఁ గొనిపోయెఁ॥ శ్రీ॥
అలలనా మణిరీతి । నంత జటాయువుదెల్పి
మాలగనే సంస్కారం । బొలినిర్వా ముడువేసెఁ॥ శ్రీ॥
వనరుహాలో చనుఁ డపుడు । కనకాంగిఁ గనిపెట్ట
వనమధ్యం బుననేగ । హనుమంతుఁ గనెనంత॥ శ్రీ॥
చని సుగ్రీ వునిసఖ్యం । బునవాలిఁ దునుమాడఁ
దనయాజ్ఞఁ హనుమంతుం । డునుసీతఁ గనెలంకఁ॥ శ్రీ॥
అంతట మారుతిలంకఁ । నగ్నికినా హుతిచేసి
కాంతనుపీ డ్కొనిరాజ । కాంతుని సన్నిధిఁజేరెఁ॥ శ్రీ॥
అంచితవం దనములుగా । వించుచుభూ కాంతునకు
గాంచితిబిం బోష్ఠినిలం । కాపురమ దని పల్కెఁ॥ శ్రీ॥
వారిజనే త్రనుగనిన । వర్తనమం తయుఁదెలిసి
వారిధిపై భూవరుఁడు । వంతెనను గట్టించె॥ శ్రీ॥
వానరసే నాయుతుఁడై । భానుకులే శుఁడురాఁగా
దానవులం బరికొల్పెఁ । దనుజేంద్రుం దనిసేయ॥ శ్రీ॥
[illegible]చనం బటఁకుంభ । కర్ణుఁడుదాఁ జనుదెంచి
[illegible]పైఁబడగా । దును[illegible]మురా ముదువాలిఁ॥ శ్రీ॥